విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఎల్ఎన్‌పేట : విశాలాంధ్ర క్యాలెండర్‌ను మండల ప్రత్యేక ఆహ్వానితులు రెడ్డి రామారావు చేతులమీదుగా గురువారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాలాంధ్ర పత్రిక ఎంతో విలువలతో కూడిన పత్రిక అని అన్నారు. మీడియా ప్రజల సమస్యలు ప్రభుత్వానికి తెలియజేయాలని, ప్రజలను చైతన్యం చేసే దిశగా ఉండాలన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో జడ్‌పిటిసి కిలారి త్రినాధులు, మాజీ ఎంపీపీ ప్రతినిధి శిమ్మ సాంబశివరావు,సర్పంచులు గుజ్జల యోగేశ్వరరావు,సర్పంచ్ ప్రతినిధి రావాడ మన్మధరావు, పోలినాయుడు, కర్నం చంద్రినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కృష్ణదాస్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-నరసన్నపేట: నియోజకవర్గ ఎమ్మెల్యే, జిల్లా వైసిపి అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్‌కు గురువారం మండల వైసిపి అభిమానులు ఘనంగా సన్మానం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నియోజకవర్గంలో ప్రారంభించి నేటికి వంద రోజులు పూర్తయిన సంధర్భంగా ఎమ్మెల్యే, కృష్ణదాస్‌కు పార్టీ శ్రేణులు శాలువ కప్పి, పూలమాలలు వేసి, సత్కరించారు. ఈ సంధర్భంగా కృష్ణదాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి, జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందించే పథకాలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా, లేదా అని తెలుసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు, వైస్ సర్పంచ్, సానుపల్లి కృష్ణబాబు, ఎంపిపి, ఆరంగి మురళీధర్, ఏఎంసి ఛైర్మన్, పొన్నాన దాలినాయుడు, వైసిపి నాయకులు, చింతు రామారావు, పోలాకి నర్సింహామూర్తి, వైశ్యరాజు కేశవరాజు, గనగళ్ళ వెంకట శ్రీనివాసరావు, సదాశివుని కృష్ణ, బార్ల వేణుగోపాలరావు, ఊణ్ణ రంగనాధ్, వైశ్యరాజు సత్యానందరాజు, కెఎల్ఎన్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయి : డిఐజి హరికృష్ణ

విశాలాంధ్ర-కవిటి: జిల్లాలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని డిఐజి హరికృష్ణ తెలిపారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రమైన కవిటి పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీల్లో భాగంగా డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, విశాఖపట్నం రేంజ్ (డిఐజి) ఎస్.హరికృష్ణ సందర్శించారు. ఈసందర్భంగా స్టేషన్ లో రికార్డులను తనిఖీ చేశారు. సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఒరిస్సా సరిహద్దు ప్రాంతాలైన ఇచ్ఛాపురం, మందస, మెళియాపుట్టి, పాతపట్నం తోపాటు పలు ప్రాంతాలు లో సారా,గంజాయి అక్రమ రవాణాలను నిర్మూలించేందుకు స్టేషన్ లలో సిబ్బందిని పెంచి తద్వారా వాటి నిర్మూలనకు కృషి చేస్తామని అన్నారు.దేవాలయాల దోపిడి, గొలుసు దొంగతనాలు లో దొంగలను పట్టుకోవడంలో పూర్తిస్థాయిలో సక్సెస్ సాధించామని అన్నారు. జిల్లాలో నేరాలు అదుపులో ఉన్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సచివాలయం ద్వారా ఏర్పాటు చేసిన మహిళ పోలీసులు వ్యవస్థ ద్వారా గ్రామాలలో నేర సమాచారాన్ని ఎప్పటి కప్పుడు తెలుసుకొని తద్వారా నేరాలు అదుపులో పెడుతున్నామని అన్నారు.వారి సమాచారం పోలీసు శాఖకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.సముద్ర తీర ప్రాంతాలలో అక్రమ మద్యం నివారణకు ఆంధ్ర, ఒరిస్సా ఉన్నత స్థాయి పోలీసులలు పొరవతో ఉమ్మడిగా దాడులు చేపడు తున్నామని అన్నారు. అవసరమైతే పోలీసు సిబ్బంది ని పెంచుతామని తెలిపారు. ఐడి లిక్కర్ ను పూర్తిస్థాయిలో నిర్మూలనకు చర్యలు చేపడుతు న్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు చాలా వరకు తగ్గు మొఖం పట్టాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాశీబుగ్గ డి.ఎస్.పి శివరామ రెడ్డి, ఇచ్ఛాపురం సిఐ, ఆర్ ఇ సి హెచ్ ప్రసాద్, కవిటి, ఇచ్ఛాపురం టౌన్ ఎస్సైలు కే.రాము, కే గోవింద రావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలి

విభజన హామీలు అమలు చేయాలి
బస్సు యాత్రను జయప్రదం చేయాలి.... విద్యార్థియువజన సంఘాలు

విశాలాంధ్ర-పలాస: ఏపికి ప్రత్యేక హోదా ఇవ్వాలని, విభజన చట్టంలోని హామీలు నెరవేర్చాలని, పోలవరం ప్రాజెక్టుకు నిధులు విడుదల చేసి పనులు పూర్తి చేయాలని, రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్, పిడిఎస్‌యు విద్యార్థి యువజన సంఘాలు కోరాయి. గురువారం కాశీబుగ్గ కెటిఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి యుగంధర్, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.వినోద్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సి.హెచ్.రవి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వై.మురళీ, కె.శ్రీనివాసరావులు మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన సత్యసాయి జిల్లా హిందుపురం నుంచి శ్రీకాకుళం వరకు బస్సు యాత్ర చేపట్టడం జరుగుతుందన్నారు. ఏపికి ప్రత్యేక హెూదా ఇవ్వాలని, విభజన చట్టంలోని హామీలు నెరవేర్చాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, యువకులు రాజకీయ పార్టీలకు అతీతంగా వచ్చి ఈ బస్సు యాత్రకు బ్రహ్మరధం పట్టాలని కోరారు. అనాడు జగన్మోహనరెడ్డి అధికారంలోకి రాక ముందు తమకు 25 ఎం.పి సీట్లు ఇస్తే కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న వారితో పోరాడి ఏపికి ప్రత్యేక హెూదా, విభజన హామీలు నెరవేరుస్తామని హామీ ఇచ్చిన జగన్ ఈనాడు నరేంద్ర మోడి, అమిత్ షా దగ్గర రాష్ట్రాన్ని తాకట్టు పెట్టడం జరిగిందని, ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి 5 కోట్ల ఆంధ్రా ప్రజలను మోసం చేశారని అన్నారు. సమావేశంలో పవన్, మణి, సాయిలు పాల్గొన్నారు.

భారతదేశ ఔన్నత్యాన్ని చాటిచెప్పిన యోగి 'వివేకానంద'

వివేకానందుని బోధనలు అందరికీ స్ఫూర్తి

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: స్వామి వివేకానందుని రచనలు, సందేశాలు భావితరాలకు స్ఫూర్తి సందేశం ఇస్తున్నాయని శ్రీకాకుళం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పథక సంచాలకులు డాక్టర్ డి.వి. విద్యాసాగర్ అన్నారు. గురువారం శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివేకానందుని 160వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వి.డి.విద్యాసాగర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతిని సామాజిక సేవా దినోత్సవంగా మలిచి గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేసిన వాకర్స్ సభ్యులు ఎంతో అభినందనీయులని కొనియాడారు.తోటివారికి సేవ చేయడం ద్వారా ప్రతీ మనిషి తనలోని నిజమైన దైవత్వాన్ని దర్శించికోవాలని, అప్పుడే మనం విశ్వమానవ సౌభ్రాతత్వం సాధించిన వారిమి అవుతామని అన్నారు.వివేకానందుని బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరమని, అనుసరణీయం అన్నారు.నేడు జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా ఒక పండగ వేళ.. ఎంతో సందడిగా ఉత్సవాలు జరుపుతున్నారని అన్నారు.స్వామి వివేకానంద బోధనలు మానవజాతి మనుగడకు కావలిసిన అత్యవసర సందేశంగా మారాయని అన్నారు.ప్రతీ ఏటా స్టార్ వాకర్స్ క్లబ్ వివేకానందుని జయంతి వేడుకలు వైభవంగా నిర్వహిస్తూ యువతకు మంచి మార్గాన్ని నిర్దేశించడం పట్ల ఆయన అభినందించారు. నెహ్రు యువక కేంద్రం కో..ఆర్డినేటర్ కె.వి.ఉజ్వల్ మాట్లాడుతూ భారత్ ను ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా తయారు చేయడంలో వివేకానందుని సందేశం ఎంతో ప్రేరణ అవుతుందని అన్నారు.శ్రీకాకుళం జిల్లా యువత ఎన్నో రంగాల్లో దూసుకుపోతూ.. దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. సత్యం,నిస్వార్థ గుణం,పవిత్రత పాటిస్తూ ప్రతీ ఒక్కరూ ముందుకు నడవాలని స్వామి వివేకానంద బోధించారని దాన్ని అనుసరించి మెలగాలని ఉజ్వల్ హితవుపలికారు. స్టార్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు శాసపు జోగినాయుడు అధ్యక్షతన జరిగిన ఈ జయంతి వేడుకల్లో వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్లు జి.ఇందిరాప్రసాద్, గుడ్ల సత్యనారాయణ, వాకర్స్ ఇంటర్నేషనల్ ముఖ్య కో..ఆర్డినేటర్ వి.జి.గుప్తా,ఎన్. సి.సి అధికారులు డాక్టర్ వై. పోలినైడు, హావల్దార్ మల్లేశ్వరరావు, స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు బి.వి.రవిశంకర్, గోలీ సంతోష్,సింహాద్రి వేణుగోపాల్, డాక్టర్ గంజి ఎజ్రా,బి.దేవీప్రసాద్, గోలీ ఉమామహేశ్వర రావు,ఎం.మల్లిబాబు వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు వి.జగన్నాధ నాయుడు, ఎస్.అప్పలనాయుడు, గురు ఆనందరావు, ఐ కె.రావు,బెండి శివప్రసాద్, పూన్న నాగభూషణ్ నల్లబాటి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సాంప్రదాయ నృత్యాలు గిరిజనులతో కలిసి అధికారులు, వాకర్స్ ప్రతినిధులు చేశారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: మారుతీవాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్ఆర్ జ్యూయలర్స్ అధినేత లంక రాజేష్, సుష్మ దంపతుల సహకారంతో పేదలకు నగరంలోని విశాఖ-బి కాలనీ, షిర్డీ సాయిబాబా మందిరం వద్ద గురువారం దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ మధుకర్ విలేకర్ చేతుల మీదుగా జరిగిన ఈ పంపిణీ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ 102 డిప్యూటీ గవర్నర్ కొంక్యాన మురళీధర్, మారుతీవాకర్స్ క్లబ్ గౌరవాధ్యక్షుడు వి.వివేకానంద, కార్యదర్శి నాగేశ్వరరావు, ఆలయ అర్చకులు రేజేటి శ్రీనివాసాచార్యులు, ప్రెస్ క్లబ్



అధ్యక్షులు కొంక్యాన వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ స్ఫూర్తిని చట్టసభలు గుర్తెరగాలి

- రాజ్యాంగానికి విఘాతం కలిగించే చట్టాలు చేయటం శ్రేయస్కరం కాదు
- ఇటు వంటి చట్టాలు అమలుచేసినప్పుడే న్యాయస్థానాలు స్పందించాలి
- చట్టసభలు చేసే చట్టాలవిషయంలో న్యాయస్థానాల చొరబాటు సరికాదు
- ప్రజా సంక్షేమం కోసం చేసే చట్టాలను అమలు చేసే బాధ్యత కార్యనిర్వాహక శాఖదే
- ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : భారత రాజ్యాంగ వ్యవస్థకు ప్రధాన అంగాలుగా పేర్కొనే శాసన వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయ వ్యవస్థలు బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడే అద్భుతమైన భారతావనిని నిర్మించుకోవడం సాధ్యపడుతుందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. రాజస్థాన్ రాష్ట్రం జైపూర్‌లో జరుగుతున్న 83వ స్పీకర్లు, ప్రిసైడింగ్ అధికారుల సమావేశంలో స్పీకర్ తమ్మినేని రెండవరోజు మాట్లాడారు. చట్టసభలు చేసే చట్టాలు ప్రజా ఆమోదయోగ్యంగా ఉండేలా చూడాలన్నారు. మెజారిటీ సభ్యుల ఆమోదంతో చేసే చట్టాలను క్షేత్రస్థాయిలో అమలుపరిచే బాధ్యత కార్యనిర్వాహక శాఖదే అన్నారు. ప్రజా సంక్షేమం దృష్ట్యా ఏదైనా ఒక రాష్ట్ర ప్రభుత్వం చేసే చట్టాల అమలులో న్యాయస్థానాలు జోక్యం చేసుకోవడం సరికాదు అన్నారు. చట్టసభలకు, న్యాయస్థానాలకు రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను, విధులను పునపరిశీలన చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రాంతాలు సమాన అభివృద్ధిని కాంక్షిస్తూ రాజధాని వికేంద్రీకరణ నిర్ణయాన్ని చేసిందన్నారు. ఇందుకోసం సిఆర్‌డిఏ చట్టాన్ని సవరిస్తూ శాసనసభలో చట్టం చేసిందన్నారు. దీనికి న్యాయస్థానం అభ్యంతరం తెలిపిందన్నారు. చట్టాలు చేసే బాధ్యత చట్టసభలకు ఉందన్నారు. దీనికి న్యాయస్థానాలు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగానికి పేర్కొనే వ్యవస్థలు ఒకదానికి ఒకటి గౌరవించుకోవలసిన అవసరం ఉందన్నారు. భారత రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించే చట్టాలు చేసే క్రమంలో మాత్రమే న్యాయస్థానాలు జోక్యం ఆవశ్యకం అన్నారు. ఇటువంటి తరుణంలో చట్టసభలు న్యాయస్థానాలు మధ్య ఉండే అంతరాలపై పూర్తిస్థాయిలో చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగ సూత్రాల విశ్లేషణ, తాత్పర్యం దాని విలువల చట్టాన్ని కాపాడుకోవాల్సిన ప్రధాన బాధ్యత చట్ట సభలకు ఉందన్నారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకం ద్వారా అధికారాన్ని అందుకున్న ప్రతినిధులు దానిని దుర్వినియోగం చేయకుండా చూడడం రాజ్యాంగం ప్రాధమిక విధుల్లో ఒకటన్నారు. రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క సభ్యుడుపైనా ఉందన్నారు.విజయానికి ఒక ఓటు మెజారిటీ అయినా సరిపోయే వ్యవస్థలో, అవిజయంతో తమ స్థాయిని పెంపొందించు కోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రజా జీవితం అంతిమ లక్ష్యంగా రాజకీయ రంగంలో ప్రవేశించిన వ్యక్తులు చట్టసభలు, విధులు లక్ష్యాలు బాధ్యతలను గుర్తుపెట్టుకోవాలన్నారు. జన బాహుళ్యం ప్రయోజనాలను పణంగా పెట్టి, కొద్దిమందికి లాభం కలిగించడాన్నే మంచి పనిగా చేసే చట్టాలు ఆమోదయోగ్యం కావన్నారు. సంఘంలో వ్యక్తి గౌరవానికి భంగం లేకుండా జాతి సమైక్యత, సమగ్రత పరిరక్షణకు దారితీసే సౌభ్రాతృత్వం పౌరుల మధ్య వెల్లివిరియడం కూడా రాజ్యాంగం లక్ష్యించిన సామాజిక న్యాయంలో భాగమన్నారు. ఇదే విషయాన్ని చట్ట సభ సభ్యులు గ్రహించాలన్నారు. ఏ రంగంలోనయినా ప్రత్యేకించి రాజకీయ కార్యరంగంలో ఏ బహిరంగ చర్చ అయినా,ఏ వ్యక్తిగత, సామూహిక చర్చ అయినా ఆరోగ్యవంతంగా ఉండాలన్నారు. సామాజిక వర్గాలూ, సమూహాల మధ్య వైరానికి దారి తీసేలా చర్చలు సభ్యులు ప్రోత్సహించకూడదన్నారు. అది ముమ్మాటికీ రాజ్యాంగ విరుద్ధమైన పనిగా భావించాలన్నారు. కాబట్టే సెక్యులరిజం రాజ్యాంగం మౌలిక స్వరూపంలో తప్పనిసరి భాగం అయిందన్నారు.భావ సంచయం విస్తృతి,ప్రజా జీవితంలో చర్చ స్థాయి, కొలబద్దలను, మేధోపరంగా, నైతిక పరంగా ఎప్పటికప్పుడు పైకి లేపుతున్నలా చేయగలిగితే ప్రజల్లో చట్టసభలపట్ల గౌరవ భావం పెరుగుతుందన్నారు. ప్రజాహితం కాక్షించే బుద్ధిజీవులుగా, రాజ్యాంగ విలువల పరిరక్షకులుగా చట్టసభలు నిలవాలన్నారు. రాజస్థాన్ అసెంబ్లీ స్పీకర్ డాక్టర్ సిపి జోషి అధ్యక్షతన జరిగిన సదస్సులో వివిధ రాష్ట్రానికి చెందిన స్పీకర్లు, ప్రిసైడింగ్ అధికారులు హాజరయ్యారు.

దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-మెళియాపుట్టి: ఆర్థికంగా వెనుకబడిన గోపినాథపురం గ్రామానికి చెందిన నిరుపేద జాలర్ల కుటుంబాలకు సంక్రాంతి పండగ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సభ్యులు, దేశం పార్టీ నాయకులు నంబాల వెంకట్రావు గురువారం నాడు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేశం పార్టీ నాయకులు నంబాల వెంకటరావు మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాల కాలంగా పండగ పర్వదినాల సమయాలలో నిరుపేదలకు దుప్పట్లు, బట్టలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. తనకున్న దాంట్లో నలుగురికి సాయం చేయడం తనకు మొదటి నుండి అలవాటన్నారు. దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయనతోపాటు పైల కూర్మారావు, దామోదర్ రావు, గ్రామానికి చెందిన పలువురు పెద్దలు గోపీనాథపురం గ్రామస్తులు తదితరులున్నారు.

పంచాయతీ సిబ్బందికి యూనిఫాం పంపిణీ

విశాలాంధ్ర-హిరమండలం: మండలకేంద్ర మైన హిరమండలం మేజర్ పంచాయతీలో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బందికి, కార్యాలయ సిబ్బందికి గురు వారం సాయంత్రం సర్పంచ్ దేవుడల సుందరమ్మ వివిఎస్ అధ్యక్షులు ఎవి సురేష్ లు యూని పామ్, కొబ్బరి నూనె, చెప్పులు, సబ్బులను ఇన్ చార్జి ఈఓ ఎ నర్సింగ్ రావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ డి సుందరమ్మ, ఎవి సురేష్ లు మాట్లాడుతూ శానిటేషన్ సిబ్బంది ముందు పరిశు భ్రంగా ఉండాలి అప్పుడే పంచాయతీ ని పరిశుభ్రతగా ఉంటుందని, ప్రతీ యేటా పంపిణీ చేయు సున్నట్లు తెలిపారు, ఈకార్యక్రమంలో సచివాలయకన్వీనర్ బూర శ్రీనివాస్ రావు, గొర్లె సురేష్, బిల్లు కలెక్టర్ ఎం శ్రీనివాస్, సూర్యనారాయణ, ఎ క్రాంతి, పి రమణ, తదితరులు ఉన్నారు.

ఉద్యోగాల పేరుతో మోసం... కేసు నమోదు

విశాలాంధ్ర-పొందూరు : ఉద్యోగం పేరుతో మోసం చేసి తన వద్ద తీసుకున్న మొత్తాన్ని తిరిగి ఇవ్వలేదంటూ లక్ష్మీపేట గ్రామానికి చెందిన కోవెల నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేర కు కేసు నమోదు చేస్తారు. కిచెన్ గార్డెన్ పేరుతో ఉద్యోగం కోసం తన వద్ద రూ. 2 లక్షలు తీసుకుని తనను మోసం చేసినట్లు ఈనెల 4వ తేదీన మండలకేంద్రానికి చెందిన ఆర్ లక్ష్మి, ఆర్. గవ రాజుపై నాగరాజు పోలీస్టేషన్లో ఫిర్యాదు చేసాడు. ఈ మేరకు 420, 468 సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్సై లక్ష్మణరావు తెలిపారు.

జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌లో జైవర్ధన్ ప్రతిభ

విశాలాంధ్ర-మెళియాపుట్టి : మండలంలోని మర్రిపాడు సి గ్రామ పంచాయతీ పరిధిలో గల జలక లింగపురం గ్రామానికి చెందిన విద్యార్థి బొల్ల జయవర్ధన్ జిల్లా స్థాయిలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ చాటాడు. గురువారం సారవకోట మండలం ఆలుదు గ్రామంలో నిర్వహించిన పోటీలలో పాల్గొన్న జయవర్ధన్ మొదటి స్థానాన్ని దక్కించు కున్నాడు. గెలుపొందిన విద్యార్థులకు నరసన్నపేట మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి బహుమతులను అందించారు. ఏకలవ్య పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న జయవర్ధన్ చదువులో ముందంజులో ఉండడం గర్వంగా ఉందని ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు సింహాచలం, భవాని, గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలి

ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్మన్ నర్తు రామారావు యాదవ్

విశాలాంధ్ర-కవిటి: క్రీడల్లో గెలుపోటములు సహజమని,వాటిని క్రీడా స్ఫూర్తితో కొనసాగించా లని ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ నర్తు రామారావు యాదవ్ అన్నారు. ఈ మేరకు గురువారం ఉద్దానం యూత్ క్లబ్ 10వ వార్షికోత్సవం సందర్భంగా కవిటి మండలం బొరివంక గ్రామంలో గత మూడు రోజులు నుంచి జరిగిన ఉత్తరాంధ్ర కబడ్డీ పోటీలు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులకు వారి ప్రతిభను ప్రదర్శించేందుకు చక్కని అవకాశం అని అన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను వరుసగా కేఆర్ స్టేడియం జట్టు శ్రీకాకుళం, ఉద్దానం జట్టు,శ్రీ కుమార్ హరిపురం జట్టు, జిల్లుండా జట్లు షీల్డ్, నగదు బహుమతులు గెల్చుకున్నాయి. కార్యక్రమం లో ఏపీ స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ కృష్ణారావు రౌలో, కవిటి ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, కంచిలి ఎంపీపీ పైలా దేవదాసు రెడ్డి, బొరివంక, బిజి పుట్టుగ సర్పంచులు బెందాళం శ్రీరామ్ ప్రసాద్, భద్రి ప్రకాష్, ప్రవాసాంధ్రుడు తిప్పన శంకరరావు రెడ్డి, గెస్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బల్లెడ శంకరరావు, ఎంపిటిసి దుద్ది సతీష్ కుమార్, ఉద్దానం యూత్ క్లబ్ గౌరవాధ్యక్షుడు దుద్ది విజయ గోపాల్, వైద్యులు డాక్టర్ వై కృష్ణమూర్తి, డాక్టర్ వి. శివాజీ, గెస్ట్ కార్యనిర్వాహక కార్యదర్శి బల్లెడ కాళీ ఉదయ్, రజనీకుమార్ దొలై, మండల అశోక్, సత్యానందరావు రౌలో, మొగలిపూరి కృష్ణారావు, బల్లెడ లక్ష్మణమూర్తి మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలపై ఐక్యపోరాటం

విశాలాంధ్ర-సోంపేట : రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఐక్యంగా ఉద్యమం సాగించడమే రైతుకులం లక్ష్యమని ఆ సంస్థ కన్వీనర్ జన్నెల వరప్రసాదరావు కోరారు. గురువారం కొర్లాం గ్రామంలో నిర్వహించినరైతుకులం సమావేశంలో మాట్లాడుతూ ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ఎదుర్కొంటున్న సమస్యలు ప్రస్తావిస్తూ అధికారులు సరైన సమయంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు, నీటి వనరుల సదుపాయం, ఎరువులు, పండిన పంటలకు గిట్టుబాటు ధరలు, మార్కెటింగ్ సదుపాయం సకాలంలో ఏర్పాటు చేసే ముందస్తు ప్రక్రియ చేపట్టాలని కోరారు. బారువ గ్రోయిన్, పైడిగాం ఛానెల్ ఆయకట్టు రైతులు ఎదుర్కొంటున్న నీటి సమస్యలు గుర్తించి సకాలంలో పరిష్కరించాలని కోరారు. రైతు కులం ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలకు రైతు సోదరులందరు సానుకూలంగా స్పందించాలని పలువురు వక్తలు మాట్లాడారు. కొర్లాం గ్రామ సర్పంచ్ ప్రతినిధి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కంచిలి మండల మాజీ ఎంపిపి ప్రతినిధి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కంచిలి మండల మాజీ ఎంపిపి ప్రతినిధి ఇప్పిలి కృష్ణారావు, జి.జగ్గారావు, ఇ.వెంకటరమణమూర్తి, సాన షణ్ముఖరావు, రైతు సంఘ నాయకులు మోహనరావు, మర్ల శంకరరావు, బత్తిని బాలరాజు, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

సోంపేటకు సీవీడ్ కల్చర్ పైలెట్ ప్రాజెక్ట్

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట మండలం బారువ పంచాయతీ కొత్తూరు గ్రామంలో ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన పథకం అమలులో భాగంగా సముద్ర కలుపు మొక్కల పెంపకం (సీవీడ్ కల్చర్) పైలెట్ ప్రాజెక్ట్‌గా రాష్ట్రంలో మొట్టమొదటిసారిగాఎంపిక కాబడింది. ఈ ప్రాజెక్టును ఎంపిపి డాక్టర్ నిమ్మన దాసు, జెడ్పీటిసి తడక యశోద గురువారం ప్రారంభిం చారు. ఎంపిపి డాక్టర్ దాసు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అలాగే ఈ కలుపు మొక్కలు వలన మత్స్య సంపదకు ఆహారంగా ఉపయోగపడి ఉత్పత్తి పెరుగుతుందని అలాగే వీటి యొక్క ఔషధ గుణాలు వలన ఫార్మా కంపెనీలు కొనుగోలు చేసి రకరకాల ఔషధాలు తయారీ కోసం ఉపయోగ పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నిమ్మన దాసుతో పాటు జెడ్పీటిసి తడక యశోద జోగారావు, మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సంతోష్‌కుమార్, మత్స్యకార కార్పోరేషన్ డైరెక్టర్ మద్దు రాజారావు, బారువ సర్పంచ్ ఎర్ర రజనీ తారకేశ్వరరావు, ఉపసర్పంచ్ పి.రాజారావు, వైస్ ఎంపిపి గుర్రాల శ్రీనివాసరావు, ఎంపిటిసి బుజ్జి, చిన్న, ఇఓపిఆర్‌డి టి.వాసు, మత్స్యశాఖ అధికారులు డిపిఎం షణ్ముఖరావు, ఎఫ్‌డిఓలు రవికుమార్, ధర్మరాజుపాత్రో, విఎఫ్ఎ చంద్రశేఖర్, కుమారస్వామి, సాగర మిత్రులు, ఆషా, జ్యోతి, స్వాతి, మత్స్యకారులు వార్డు మెంబర్లు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

యువతకు స్ఫూర్తి దాత వివేకానందుడు : పీడీఓ రేణుక

విశాలాంధ్ర-ఆముదాలవలస : యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానందడని ఎంపీడీవో ఎం రేణుక అన్నారు. గురువారం కార్యాలయంలో వివేకానందుని జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత దేశ ఔన్నత్యాన్ని దశదిశల చాటిన చైతన్య మూర్తి వివేకానందుడని కొనియాడారు.ఆమదాలవలస పట్టణం కొత్తకోట వారి వీధి సమీపంలో ఉన్న టువంటి స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకలు గ్రామీణ వైద్యుల అధ్యక్షుడు యండ విశ్వనాథం పూలమాలవేసి నివా ళులర్పించారు. యువతకు స్వామి వివేకానంద మార్గదర్శులని యువత మేలుకో అంటూ చెప్పి, ప్రపంచంలో పెద్ద పెద్ద వేదికల పైన ప్రజలను ఆకట్టుకునే ప్రసంగాలు చేశారు వివరించారు. స్వామి వివేకానంద పైన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్య క్రమంలో అధికారులు అభిమానులు పాల్గొన్నారు.

14న కొర్లకోటలో రైతు మిత్ర పురస్కారాలు

విశాలాంధ్ర-ఆముదాలవలస : సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఆముదాల వలస మండలం కొర్లకోట గ్రామంలో శనివారం రైతు మిత్ర పురస్కారాలు అందించినట్లు రోటరీ క్లబ్ అధ్యక్షులు పాత్రుని పాపారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే గ్రామంలో ఆదర్శ రైతులను ఎంపిక చేయడం జరిగిందని వివరించారు. రైతులకు అత్యంత ఉత్సాహవంతమైన సంక్రాంతిని పురస్కరించుకొని రైతు మిత్ర పురస్కారాలు శనివారం మధ్యాహ్నం అందించనున్నామని ఆ ప్రకటనలో వివరించారు.

యువత సృజనాత్మకతను పెంపొందించుకోవాలి

వైస్.ఎంపీపీ బుడుమూరు సూర్యారావు

విశాలాంధ్ర-బూర్జ : యువత సృజనాత్మకతను పెంపొందించుకోవాలని బూర్జ వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు పేర్కొన్నారు. గురు వారం జాతీయ యువజన దినోత్సవం సంద ర్భంగా మండలంలోని లవ్వయ్యపేట గ్రామంలో వివేకానంద విగ్రహానికి ఆయన పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత నిర్మాణాత్మక విద్యను అభ్యసించాలని, తద్వారా యువతలో వ్యక్తిత్వ వికాసం పెంపొందించబడి నవ, సమసమాజ నిర్మాణం సాధ్యపడుతుందన్నారు. మన పూర్వీకులు, మహా త్ములు సూచించిన మార్గంలో పయనించి నప్పుడు యువత సమున్నత శక్తిని సాధించి, తద్వారా సమాజంలో ఉత్తమ పురుషులుగా పలువురికి ఆదర్శంగా నిలవవచ్చు అన్నారు. వివేకానందుని

జిల్లాస్థాయి కబడ్డీ విజేత సింగుపురం

విశాలాంధ్ర-పొందూరు : మండలం రాపాక గ్రామంలో రెండురోజులపాటు నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో సింగుపురం జట్టు విజేతగా నిలిచింది. ప్రతీ ఏడాది వివేకా నంద జయంతి, సంక్రాంతి సందర్భంగా వివేకానంద యువజన సంఘం, రాపాక యువత కబడ్డీ పోటీలను నిర్వహిస్తారు. ఈ నెల 10 వతేదీ నుంచి నిర్వహించిన పోటీలలో 45 జట్లు పాల్గొనగా ఈ పోటీలలో సెమీఫైనల్కు సింగు పురం, రాపాక, గురువాము, కొర్లకోట జట్లు చేరుకున్నాయి. 11 వ తేదీ రాత్రి హెూరాహెూరీగా జరిగిన ఫైనల్ పోటీ లో కొర్లకోట జట్టుపై సింగుపురం జట్టు గెలుపొంది విజేతగా నిలిచి రూ 9 వేలు నగదు బహుమతితో పాటు ట్రోఫీని అందుకుంది. రన్నర్ కొర్లకోట జట్టునిలిచి రూ 7 వేలు నగదుతో పాటు ట్రోఫీని సొంతం చేసుకుంది. మూడవ ప్రైజ్ విన్నర్లుగా రాపాక గురువాం జట్లు నిలిచి. చెర్లో రూ.6 వేలు నగదు బహుమతితో పాటు ట్రోఫీలు అందుకున్నాయి.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

విశాలాంధ్ర-కవిటి: మండలం లోని రాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1981-1986 విద్యా సంవత్సరములో 6వ తరగతి నుండి 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యా బుద్ధులు నేర్పించిన అలనాటి గురువులకు పూర్వ విద్యార్థులు దుశ్శాలువలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం పూర్వపు విద్యార్థులు, ఉపాధ్యాయులు అలనాటి మధుర జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

షార్టు టెండర్ నోటీసు

ఇచ్ఛాపురం పురపాలక సంఘములో జనరల్ మరియు GGMP పనుల గూర్చి టెండర్లు ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా ఈక్రింది విధముగా పిలువబడుచున్నవి.

1. టెండర్ నోటీసు నెంబరు 61/2017-18/ఇ 1 తేదీ 12.01.2023.

మొత్తం పనుల సంఖ్య	: 1 (జనరల్ నిధులు)
అంచనా విలువ రూ.	: 3 లక్షలు
మొత్తం పనులు సంఖ్య	: 1 (GGMP) (మూడవ పిలుపు)
అంచనాల విలువ రూ.	: 10.00 లక్షలు
బిడ్ డౌన్‌లోడింగ్ ప్రారంభం	: తేది. 13-01-2023 ది సాయంత్రం 5 గంటలకు
బిడ్ క్లోజింగ్	: తేది. 25-01-2023 ది సాయంత్రం 3 గంటల వరకు
బిడ్ రిసీవ్ ఆఖరు	: తేది. 25-01-2023 ది సాయంత్రం 4 గంటల వరకు
బిడ్ ప్రైస్ ఓపెనింగ్	: తేది. 25-01-2023 ది సాయంత్రం 5 గంటల వరకు

మిగతా వివరములకు http:www.e-procurement.gov.in నందు చూడగలరు.
మరియు ఫోన్ నెంబరు 08942 - 231176 మరియు సెల్ నెం. 9640574201.

సం./-
కమీషనర్
ఇచ్ఛాపురం పురపాలక సంఘము

రహదారులకు అధిక ప్రాధాన్యత

సర్పంచ్ నారాయణస్వామి

విశాలాంధ్ర-కవిటి : మారుమూల గ్రామాలలో రహదారులు నిర్మాణానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు సర్పంచ్ ఎస్పీ నారాయణస్వామి తెలిపారు. ఈ మేరకు గురువారం మండలం లోని బెజ్జిపుట్టుగ గ్రామ పంచాయితీలోని పిరియావీధి లో 5 లక్షల రూపాయల జిజిఎంపీ నిధులతో సీసీ రోడ్ పనులను స్థానిక సర్పంచ్ ఎస్పి నారాయణస్వామి చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ కర్రి.గోపయ్య, డి.మోహన్ రావు, బొందల.రాంబాబు, చక్రధర యువజన సంఘం అధ్యక్షులు బొందల.మురళి, బొడ్డ. మోహనరావు, ఎస్పి.ప్రదీప్, పిరియా.మనోజ్, కర్రి.దీనబంధు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాన్ని పూర్తి చేయాలి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలంలో గల 38 గ్రామ పంచాయతీలో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా పనులు కల్పించి ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఏపీవో అరుణ్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయ సమావేశం మందిరంలో క్షేత్ర సహాయకులు మరియు సాంకేతిక సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన పలు సూచన చేశారు. మండలంలో మార్చినాటికి ఎనిమిది లక్షల 85 వేల పని దినాలను పూర్తి చేయాలని. అలాగే దినసరి వేతనం 257 రూపాయలు వేతనం వచ్చే విధంగా పనులు నిర్వహించాలని. పనులు నిర్వహించే సమయంలో సమయపాలన పాటించాలని, రోజుకు కనీసం 6 గంటల కాలం పాటు పనులు నిర్వహిస్తే కనీస వేతనాన్ని పొందవచ్చునని సమయపాలన ఇచ్చిన కొలతలు ప్రాప్తికి పనులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని, రికార్డులు నిర్వహణ జాబ్ కార్డు నవీకరణ తప్పనిసరిగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి. హరిప్రసాద్, వి. రాంబాబు తదితరులు ఉన్నారు.

జిల్లాస్థాయి క్విజ్ పోటీ విజేత బి.కేశుపురం

విశాలాంధ్ర-సోంపేట : జిల్లాస్థాయి క్విజ్ పోటీలకు విశేష స్పందన లభించింది. ఈ పోటీల్లో మందస మండలం బి.కేశుపురం జట్టు మంచి ప్రతిభ కనబర్చి మొదటి స్థానంలో నిలిచింది. మండలం తురకశాసనాం గ్రామంలో యువజన మహోత్సవంలో భాగంగా గురువారం డాక్టర్ భీమశంకర్ డిజిటల్ గ్రంథాలయం యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి క్విజ్ పోటీలకు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో జట్లు పాల్గొన్నాయి. స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించి మంచి ప్రతిభ కనబర్చిన మొదటి 10 జట్లుకు క్విజ్ పోటీలు నిర్వహించగా మందస మండలం బి.కేశుపురంకు చెందిన శ్రీవివేకానంద ఫైర్ కాంపిటీషన్ జట్టు మొదటి స్థానంలో నిలవగా 10వేల రూపాయల నగదు, షీల్డు బహుమతి ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్నారు. ద్వితీయ స్థానంలో సోంపేట మండలం బట్టిగళ్లూరుకు చెందిన ఎస్.ఆర్.కె.టీం కైవసం చేసుకుని ఆరువేల రూపాయలతో పాటు షీల్డ్, తృతీయ బహుమతి మందస మండలం లింబుగాంకు చెందిన వివేకానంద స్టడీ సర్కిల్‌కు నాలుగు వేలు రూపాయలతో పాటు షీల్డ్‌ను ప్రముఖుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జీకేనాయుడు, వేదుళ్ల హరికృష్ణ, మూల గోపాలకృష్ణ, వెదుళ్ల మాధవరావు, పాతిని జగన్నాయకులు, పెద్దసంఖ్యలో డాక్టర్ భీమశంకర్ గ్రంథాలయం యువత పాల్గొన్నారు.

ఉత్సాహంగా సాగుతున్న సంక్రాంతి క్రీడలు

విశాలాంధ్ర-ఆమదాలవలస : ఆమదాలవలస నియోజకవర్గం వైసీపీ నాయకులు చింతాడ రవికుమార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సంక్రాంతి సంబరాల్లో ఉత్తరాంధ్ర వాలీబాల్, జిల్లా కబడ్డీ పోటీలు రెండోరోజు హెూరాహెూరీగా కొనసాగుతున్నాయి. ఉత్తరాంధ్ర కబడ్డీ

పోటీలు, జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడల్లో భాగంగా కబడ్డీ పోటీలకు గురువారం ఇరవై టీములకు పోటీలు జరగ్గా పాలకొండ, మామిడిపల్లి, కేఆర్ స్టేడియం, సింగుపురం, మామిడిపల్లిటీ టీం,కోటబొమ్మాళి, జలుమూరు, కొర్లకోట, చాపురం,ఇచ్ఛాపురం, అక్కులపేట పాలకొండ ఎ టీంలు గెలుపొందాయి. జిల్లా స్థాయి వాలీబాల్ కు సంబంధించి పాలకొండ, వీరఘట్టం, కొర్లకోట, శ్రీకాకుళం టీంలు సూపర్ లీగ్ స్థాయిలో కొనసాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. రెండు రోజులుగా ఈ క్రీడా పోటీల్లో యువత ఉత్సాహవంతంగా పాల్గొంటున్నారు. కార్యక్రమంలో రిఫరీలు వై పోలినాయ్డు,యమ్ పీ రమణ,యమ్ తిరుపతిరావు,కె రామచంద్రుడు,ఆర్ లక్ష్మునాయ్డు,యన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏజిపికి అభినందనలు తెలిపిన శిష్టకరణ సంఘం

విశాలాంధ్ర-నరసన్నపేట: పట్టణానికి చెందిన న్యాయవాది, గొండు సత్యన్నారాయణకు గురువారం శిష్టకరణ సంఘం ఆధ్వర్యంలో శాలువ కప్పి, ఘనంగా సన్మానం చేశారు. సత్యన్నారాయణకు రాష్ట్ర ప్రభుత్వం ఏజిపిగా నియమించినందుకు నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమంలో శిష్టకరణ కార్పొరేషన్ డైరక్టర్, సదాశివుని కృష్ణ మాట్లాడుతూ ఏజిపిగా సమాజంలో మరింత గౌరవ, మర్యాదలు సంపాదించి, చట్టం ప్రకారం న్యాయానికి పెద్దపీట వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శిష్టకరణ సంఘ ప్రతినిధులు, సదాశివుని ప్రభాకరరావు, డి.వి.రఘు, బెహరా రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం సమావేశం

విశాలాంధ్ర-జలుమూరు: శ్రీ స్వామి వారి దేవస్థానం వద్ద తే : 01.02.2023 దిన నిర్వహించనున్న భీష్మ ఏకాదశి ఉత్సవం మరియు వార్షిక జాతర, స్వామి వారి కళ్యాణం ను గ్రామస్థులు, భక్తులు, యాత్రికుల సహాయ సహకారములతో అత్యంత వైభవంగా నిర్వహించుటకు గాను తే: 13.01.2023 ది ఉదయం గం,, 10.00 ని,, లకు శ్రీ స్వామి వారి దేవాలయం వద్ద సమావేశము ఏర్పాటు చేస్తున్నందున సదరు ఉత్సవములు నిర్వహణకు సంబంధించి సలహాలు, సూచనలు, ఏర్పాట్లు గూర్చి చర్చింర్చించేందుకు గ్రామ పెద్దలును మరియు గ్రామస్తులను, పరిసర గ్రామస్తులను హాజరుకవాలని కోరారు.

చిన్నారి చామంతికి రక్తదానం చేసిన "ఆ నలుగురు సభ్యులు"

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ఆ నలుగురు సేవా సంఘం ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారి చామంతికి ప్రతినెల రక్తదానం చేస్తున్న సంగతి తెలిసిందే గురువారం వారితోపాటు, టెక్కలి గవర్నమెంట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న కుమారి కాలు ఆపరేషన్ నిమిత్తమై రక్త దాత కోసం ఆ నలుగురు సేవా సంఘం ని సంప్రదించగా పలాసకు చెందిన కళ్యాణ్ చక్రవర్తి, గ్రూప్ సభ్యులు కళ్యాణ్ సహకారంతో వారి ఫ్రెండ్స్ ఆదర్శ్, దీపక్ తమ రక్తాన్ని దానం చేశారు. అలాగే కొండూరు గ్రామానికి చెందిన ధర్మారావు పూండి వైద్యశాలలో చికిత్స పొందుతూ బ్లడ్ తక్కువగా ఉండడంతో డాక్టర్ సలహా మేరకు ఓ పాజిటివ్ బ్లడ్ కావాలని సుంకర జగన్నాథపురం గ్రామానికి చెందిన ఆ నలుగురు సేవా సంఘం వైస్ ప్రెసిడెంట్ తేజ ని కోరగా అత్యవసర పరిస్థితుల్లో తనే ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేసారు. అనంతరం ఈశ్వర్, పాపారావు, సుప్రజ, తేజ, రవి సాహులు మాట్లాడుతూ ఏ టైములోనైనా రక్తదానం చెయ్యడానికి మేమంతా సిద్ధమన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి

విశాలాంధ్ర-శ్రీకాకుళం: భారతదేశ కీర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని నేటితరం ముందుకు సాగాలని వక్తలు పిలుపునిచ్చారు. నగరంలోని శాంతినగర్ కాలనీలో ఉన్న మహాత్మాగాంధీ మందిరంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు గురువారం నిర్వహించారు. మందిర కమిటీ అధ్యక్షులు డాక్టర్ చింతాడ కృష్ణమోహన్ స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేశారు. యువతరంలో ఉత్తేజాన్ని నింపేందుకు, ప్రతి మనిషిలో ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు గాంధీ మందిరంలో తమ కుటుంబం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహం ఏర్పాటు చేసినట్టు డాక్టర్ కృష్ణమోహన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మందిర కమిటీ ప్రతినిధులు నటుకుల మోహన్, వావిలపల్లి జగన్నాథనాయుడు, పందిరి అప్పారావు, కొంక్యాన వేణుగోపాల్, నక్క శంకరరావు, డాక్టర్ బాడాన దేవభూషన్, గుత్తు చిన్నారావు, డాక్టర్ నిక్కు అప్పన్న, నిక్కు హరిసత్యనారాయణ, భట్లు, మహిబుల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు. వివేకానంద మెమోరియల్ క్లబ్ ద్వారా రెండు దశాబ్దాలుగా సేవలందిస్తున్న డాక్టర్ భోగెల ఉమామహేశ్వరరావును సత్కరించారు. గాంధీ మందిర కేర్టేకర్ రాజారావుకు డాక్టర్ నిక్కు అప్పన్న రూ.5 వేల చెక్కును అందజేశారు.

నరసన్నపేటలో : భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహాయోగి, స్వామి వివేకానంద అని, జిల్లా వైసిపి అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. గురువారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వివేకానంద విగ్రహానికి కృష్ణదాస్ పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాల్యం నుండే ఆధ్యాత్మికత వైపు దృష్టిని మరల్చి, దేశ యువతకు స్ఫూర్తి ప్రదాతగా మారిన వివేకానంద సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, ఆరంగి మురళీధర్, మేజర్ పంచాయితీ సర్పంచ్, బుర్ల శంకరరావు, వైస్ సర్పంచ్, సాసువల్లి కృష్ణబాబు, వైసిపి ప్రతినిధులు, చింతు రామారావు, గనగళ్ళ వేంకట శ్రీనివాసరావు, పోలాకి నర్సింహమూర్తి, సదాశివుని కృష్ణ, వైశ్యరాజు కేశవరాజు పాల్గొన్నారు.

కోటబొమ్మాళిలో : స్వామి వివేకానందుని బోధనలు యువతీయువకులు ఆదర్శంగా తీసుకోని సన్మార్గంలో పయనించాలని సర్పంచ్ నేతింటి చిన్నమ్మడుఅప్పలస్వామిలు అన్నారు. గురువారం మండలంలో చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు శ్రీరామమందిరంలో వివేకానందుని జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానాటికి సమాజంలో యువత నిర్వీర్యం అవుతుందని, యువత సన్మార్గంలో పయనించాలంటే ఆయన సూక్తులు మననం చేసుకోవాటం ద్వారా జీవితం ప్రయాణాన్ని చక్కగా తీర్చిదిద్దుకోవాలని బోధించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొండు లక్ష్మణరావు, ఉపాధ్యాయుడు ననపల కరుణ్‌కుమార్, హనుమంతు శివప్రసాద్, కుటికుప్పల సత్యాన్నారాయణ, గ్రామపెద్దలు హనుమంతు వెంకటరావు, మెండ తిరుపతి, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

పోలాకిలో : ఆదర్శాలకు విలువలకు యువతకు దిక్సూచిని స్వామి వివేకానంద ని హార్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ బాడాన రాజు అన్నారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త స్వామి వివేకానంద 160 వ జయంతి సందర్భంగా గురువారం ప్రియాగ్రహారం లో ఆయన విగ్రహానికి హార్ట్ సేవా సంస్థ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుడూ, ఇప్పుడూ, ఎల్లప్పుడూ ప్రపంచ యువత కి స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద అని అన్నారు. భారతీయ సనాతన ధర్మం విశిష్టత ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. చికాగో ప్రపంచ సర్వమత సమ్మేళనం వేదిక గా హిందూ మత గొప్పతనం ఎలుగెత్తి చాటారని రాజు గుర్తు చేశారు. నేటి యువత స్వామి వివేకానంద వంటి వారిని ఆదర్శంగా తీసుకుని వారి బాటలో నడవాలని సూచించారు. సంస్థ గౌరవ అధ్యక్షులు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ వివేకానంద జన్మదినం ని జాతీయ యువజన దినోత్సవం గా నిర్వహించడం గర్వకారణం అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలలో యువత భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లావేటి కృష్ణారావు, కొత్తూర్తి నారాయణ రావు పి.శ్రీకృష్ణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గలో : వివేకానందు యువతకు ఆదర్శప్రాయుడని ఆలాంటి మహెూన్నత వ్యక్తుల అడుగు జాడల్లో నేటి యువత నడవాలని జిల్లా గిరిజన జెఎసి సంఘం సభ్యులు అన్నారు. వివేకానందుని 160వ జయంతి సందర్భంగా గురువారం పలాస ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద ఉన్న వివేకానందుడు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వలువురు వక్తలు మాట్లాడుతూ నేషనల్ యువజన దినోత్సవం సందర్భంగా యువత వివేకానందుడు చెప్పిన మంచి మార్గంలో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో పలాస వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి వివేకానందుడు చెప్పిన మంచి మార్గం నుంచి తెలిపారు. కార్యక్రమంలో సవర రాంబాబు, సవర జగన్నాయకులు, మోహనరావు, సవర బాలక్రిష్ణ పాల్గొన్నారు.

కవిటిలో : నిలువెత్తు భారతీయత స్ఫూర్తినిచ్చే మహావక్త వివేకానంద అని ఎంఈఓ ధనుంజయం మజ్జి అన్నారు. ఈ సందర్భంగా గురు వారం మండలంలోని బెజ్జి పుట్టుగ గ్రామంలో స్వామి వివేకానంద 160 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దివంగత మాదిన సూర్యనారాయణ, కుముద్వతి దంపతులు జ్ఞాపకార్థం కుమారుడు, విగ్రహ దాత మాదిన రవి ఏర్పాటుచేసిన స్వామి వివేకానంద విగ్రహానికి ఎంఈఓ ధనుంజయం మజ్జి చేతుల మీదుగా పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ముందుగా సర్పంచ్ నారాయణస్వామి వినాయక విగ్రహం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ధనుంజయం మజ్జి మాట్లాడుతూ ప్రసిద్ధి గాంచిన హిందూ యోగి స్వామి వివేకానంద అని అన్నారు. రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు వేదాంత యోగ తత్త్వ శాస్త్రములలో సమాజంపై అత్యంత ప్రభావము కల్పించిన ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడు స్వామి వివేకానందుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పి కృష్ణారావు,జి రామ్ మూర్తి, పి రాంబాబు, బి.మోహనరావు, బి ధనుంజయం, పి జానకి రామయ్య, పి తేజేశ్వర రావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కవిటి ఉషోదయ యువజన సంఘం ఆవరణంలో ఉన్న వివేకానంద జయంతి సందర్భంగా విగ్రహానికి మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్ ఉషోదయాత్ర సంఘం గౌరవ అధ్యక్షులు చిట్టిబాబు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని దూగాన పుట్టుగ గ్రామంలోని జ్ఞానోదయ కేంద్రం ఆధ్వర్యంలో వివేకానంద జయంతి సందర్భంగా వివేకానంద విగ్రహానికి స్థానిక సర్పంచ్ దూగాన భద్రాచలం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల కాంతారావు, గ్రామస్తులు గ్రంథాలయ పాటుకులు తదితరులు పాల్గొన్నారు.

బోరివంకలో... గ్రామంలో వివేకానంద జయంతి సందర్భంగా ఉద్దానం యూత్ క్లబ్ ఏర్పాటు చేసిన వివేకానంద విగ్రహానికి సోంపేట కు చెందిన వైద్యులు డాక్టర్ ప్రధాన శివాజీ,వై కృష్ణమూర్తి, స్థానిక సర్పంచ్ బి శ్రీరామ్ ప్రసాద్ విగ్రహ దాత మనమ్మ లతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు. కే.కొజ్జిరియా గ్రామంలో వివేకానంద యూత్ సభ్యుల ఆధ్వర్యంలో వివేకానంద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పి వై జి పుట్టుగ లో ప్రధానోపాధ్యాయులు దేవదాస్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామస్తులు పాల్గొన్నారు.

కంచిలిలో : వివేకానందుని స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగుదాం అంటూ స్థానిక ఎమ్మెల్యే

బెందాలం అశోక్ పిలుపునిచ్చారు. మండలంలోని పెద్దకొజ్జిరియా గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఉత్తరాంధ్ర స్థాయి క్విజ్ పోటీలను గురువారం ప్రారంభించారు. ఈ పోటీల్లో విజేతగా లండారి పుట్టుగ టీం నిలిచింది. వివేకానంద జయంతి పురస్కరించుకొని ప్రతి ఏడాది గ్రామంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్ బొడ్డ రామ్ కుమార్ తెలిపారు. ద్వితీయ స్థానంలో లహరి బంధ, తృతీయ స్థానంలో బై రిపురం టీంలు నిలిచాయి. వీరికి నిర్వాహకులు నగదు ప్రోత్సాహంతో పాటు షీల్డ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఇటువంటి పోటీలు విద్యార్థులకు తమ ప్రతిభను చాటుకునేందుకు మంచి అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిన రామారావు, టివి రమణ, బొడ్డ హరిబాబు, కామేశ్ రెడ్డి, పిలక చిన్నబాబు, జగదీష్ పట్నాయక్, టి శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పొందూరులో : మండలంలో స్వామి వివేకానంద జయంతి ఘనంగాను జరుపుకున్నారు. స్థానిక యంగ్ స్టార్స్ యూత్ క్లబ్ సౌజన్యంతో వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ ముఖ్య సలహాదారులు కాళ్ళ కూరి శాంతరాం మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని, సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన స్వామి వివేకానంద సంస్కృతి సాంప్రదాయాలను నేటి యువతకు ఆదర్శ%శీ% కావాలన్నారు. అలాగే తోలాపి జెడ్పీ హైస్కూల్ స్వామి వివేకానంద కి ఘనంగా అంజలి ఘటించారు. ఆధ్యాత్మిక భావాజాలం సంస్కృతిక సంప్రదాయాలకు ప్రపంచ దేశాలలో పవిత్ర ఉపన్యాసాలు అందజేసి యువతరాన్ని మేల్కొల్పే మహానుభావుడు స్వామి వివేకానందుడని హెచ్ఎం కె. భూలక్ష్మితో లావి సర్పంచ్ ప్రతినిధి వప్పల రాధాకృష్ణ అన్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణల్లో వివేకానంద విగ్రహం వద్ద వివేకా జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమాల్లో పొందూరుకు సంబంధించి యంగ్ స్టార్స్ యూత్ క్లబ్ గౌరవాధ్యక్షులు భాష ఆనందమోహన్ సౌజన్యంతో స్వామి వివేకానంద జీవితం పై డిబేటింగ్ వ్యాచరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. యూత్ క్లబ్ సీనియర్ ప్రతినిధి గుడ్ల చంద్రశేఖర్ జ్యోతి ప్రజ్వలన చేయగా,అధ్యక్షులు పెన్నం నానాజీ, ప్రధాన కార్యదర్శి అట్ల చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు అనకాపల్లి అప్పలనాయుడు, జర జాపు వెంకటరావు, పట్నాన శ్రీనివాసరావు, ఎం తవుడు, గుంటుకు జగన్నాథరావు, మల్లిక బుజ్జి, విజయ్ కుమార్, తోలాపి పాఠశాల పేరెంట్సుమిటీ చైర్మన్, పాధ్యాయులు రవి, ధర్మారావు, రాజసుందరి, గోవిందరావు. రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

విశాలాంధ్ర-మందస : కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ పి.రాకేష్‌రెడ్డి అన్నారు. మందసలో కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత జోడో యాత్ర జనవరి 26న ముగిసిన అనంతరం రాహుల్‌గాంధీ ఆదేశాల మేరకు జనవరి 26 నుంచి అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షరాలు బొడ్డేపల్లి సత్యవతి, ఈశ్వరమ్మ, ఎస్.శ్యామసుందరరావు, కొర్ల హేమారావు చౌదరి, మజ్జి బాబూరావులు పాల్గొన్నారు.

17 నుంచి దుర్గాదేవి జాతర

విశాలాంధ్ర-పొందూరు : జి. సిగడాం మండలం మధుపాంలోని దుర్గాదేవి అమ్మవారి 15వ వార్షికోత్సవ జాతర మహెూత్సవాలు ఈ నెల 17 నుంచి 19 వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ బోగాది అప్పల నాయుడు, గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా మూడు రోజుల పాటు వేద పండితులచే కుంకుమ పూజలు, చివరి రోజు గురువారం మహా అన్న సమారాధన, బాణాసంచా, వినోద కార్యక్రమాలు వైభవంగా నిర్వహించనున్నారు.

షిరిడి సాయి బాబా కు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని జాడుపూడి ఆర్.ఎస్(బెలగాం) గ్రామంలో గురువారం షిరిడి సాయి ఆలయంలో సాయిబాబాకు అర్చకులు సాయి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజామున స్వామివారికి మేలుకొలుపు సేవ,సుప్రభాత సేవ,కాకడ హారతి,మధ్యాహ్న హారతి,సేజ్ హారతి అనంతరం బెలగాం గ్రామానికి చెందిన ధూపాన శ్రీరాములు దంపతులచే అన్నధాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

యథేచ్ఛగా మిల్లర్ల దోపిడీ

బస్తాకు అదనంగా రెండు కిలోలు లెక్కింపు

ఆందోళన చెందుతున్న రైతులు



విశాలాంధ్ర-సోంపేట : అవినీతి, అక్రమాలకు ఏమాత్రం తావులేదని అంతా నిజాయితీగా పారదర్శకంగా రైతులకు మరింత మేలు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, అధికారపార్టీ నేతలు, వివిధ శాఖల అధికారులు చెబుతున్న మాటలన్నీ, చేస్తున్న ప్రకటనలన్నీ సోంపేట మండలంలో కొంత మంది మిల్లర్ల వద్ద బలాదూర్ అవుతున్నాయి. రైతులు ఆరుగాలం కష్టించి ఎన్నో అవస్థలు పడి పండిస్తున్న ధాన్యానికి గిట్టుబాటు ధరలు దక్కకపోగా దోపిడీకి అలవాటు పడ్డ కొంత మంది మిల్లర్లు వ్యవస్థలో ఎన్ని మార్పులు తీసుకువచ్చినా అదేపనిగా దోచుకుంటు న్నారు. గతానికి భిన్నంగా ధాన్యం కొనుగోలు చేపడుతున్న ప్రభుత్వం ప్రస్తుతం ఈ వ్యవహారంలో చేపడుతున్న చర్యలు రైతులకు తీవ్ర ఇబ్బందికరంగా మారుతున్నాయని అనేకమంది ఆవేదన చెందుతున్నారు. పొలంలో ఆరబెట్టిన ధాన్యం సంచుల్లో నింపి రైతు భరోసా కేంద్రానికి సమాచారం ఇవ్వడం సాంకేతిక సహాయకులు పొలానికి వచ్చి ధాన్యం శాంపిల్స్ సేకరించి తేమ శాతాన్ని పరిశీలించడం, 17శాతం లోపల వున్న ధాన్యాన్ని విక్రయానికి అనుమతించడం ప్రస్తుతం జరుగుతున్న వ్యవహారం. రైతులు పొలం నుంచి నేరుగా తూకపు యంత్రం వద్దకు తరలించి ధాన్యం బరువును లెక్కించి సంబంధిత సమాచారాన్ని ఆర్‌బికె సిబ్బందికి చేరవేయాల్సి వస్తోంది. అక్కడ నుంచి రైతు వివరాలు అప్‌లోడ్ చేసి ఆన్‌లైన్‌లో పంపించిన తర్వాత పైనుంచి ఏ మిల్లు కేటాయించబడిందో తెలిపే సమాచారం గంటలు, పూటల కొద్ది రాకపోవడంతో రైతులు పడుతున్న అవస్థలు అన్నీఇన్నీ కావు. ఇదిలా ఉండగా ఇన్ని అవస్థల నడుమ మిల్లుకు ధాన్యం తరలించిన రైతుకు చేదు అనుభవం ఎదురౌతుంది. కొంత మంది మిల్లర్లు 80 కిలోల బస్తాకు గాను 82 కిలోలు ధాన్యంను తూకం వేయడం గమనార్హం. ఈ దోపిడీ పట్ల రైతులు ప్రశ్నిస్తున్నా వినే నాథుడు గాని, అడిగే అధికారులు గాని లేకపోవడంతో పరిస్థితి దారుణంగా మారుతోంది. ప్రభుత్వం ఇన్ని రకాలుగా మాటలు చెబుతున్నా మిల్లర్ల దోపిడీని ఎందుకు అరికట్టలేకపోతున్నారో అర్థం కావడం లేదని అధికారుల తీరుపై మండిపడుతున్నారు. ఈ విషయమై సివిల్ సప్లయ్ డిప్యూటీ తహశీల్దార్ కూర్మారావు వద్ద విశాలాంధ్ర ప్రస్తావించగా ఇటువంటి సమస్యలపై సంబంధిత మిల్లులకు హెచ్చరించడం జరిగిందని ఇకపై అటువంటి సమస్యలు లేకుండా చూస్తామని అన్నారు.